# కార్యనిర్వాహక సారాంశం - నాయుడుపేట మున్సిపాలిటి

**పరిచయం :-**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 50 స్థానిక పట్టణ సంస్థలలో నీటి సరఫరా యొక్క సేవా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఆసియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ (ఎఐఐబి) వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ పట్టణ నీటి సరఫరా మరియు మురుగు నిర్వహణ అభివృద్ధి ప్రాజెక్టు (ఎపియుడబ్ల్యుయస్& యస్యమ్ఐపి) అనే ప్రాజెక్టును ప్రారంభించడమైనది. సుమారు 33 లక్షల జనాభాకు రోజుకు 135 యల్పిసిడి వద్ద త్రాగునీటిని అందించటం ద్వారా ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కొరకు ఆసియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ (ఎఐఐబి) నుండి ఆర్థిక సహాయం పొందినది. ఈ ప్రాజెక్టునకు ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పోరేషన్ (ఎపియుయఫ్ఐడిసి) నోడల్ సంస్థగాను మరియు ప్రజారోగ్య & పురపాలక సాంకేతిక విభాగం వారు అమలుపరిచే సంస్థగా వ్యవహరిస్తున్నారు.

**నీటి సరఫరా ప్రాజెక్టు యొక్క నిర్మాణాలు :-**

రాబోయే 2033 & 2048 సంవత్సరాలకు గానూ ప్రతిపాదిత నీటి సరఫరా పథకం యొక్క నిర్మాణాలను మెరుగుపరిచేందుకు, ఆకృతులను రూపొందించి మరియు ఖర్చులు అంచనా వేయబడ్డాయి. దీనికొరకు నీటిసేకరణ బావి, నీటిశుద్ధి కేంద్రము, ఇ.యల్.యస్.ఆర్లు, ముడి & మంచినీటి ముఖ్యమైన పైపులు, వేసవికాలం నిల్వ ట్యాంకు మరియు త్రాగునీటి సరఫరా వ్యవస్థ అనే నిర్మాణాలు ఈ ప్రాజెక్టులు కొరకు ప్రతిపాదించబడ్డాయి.

**ఉప - ప్రాజెక్టు ప్రభావాలు :-**

ప్రతిపాదిత ప్రాజెక్టు అమరికలను జాగ్రత్తగా రూపకల్పన చేయడం ద్వారా మరియు అందుబాటులో లేదా ఉన్న ప్రత్యామ్నాయాలను ఉద్దేశపూర్వకంగా పరిగణించడం ద్వారా పర్యావరణం మరియు సామాజిక అంశాలపై ప్రతికూల ప్రభావాలను నివారించడానికి మరియు తగ్గించడానికి డిపిఆర్ తయారీ సమయంలో ప్రయత్నాలు జరిగాయి.

**<u>పర్యావరణ ప్రభావాలు :-</u>**

ఈ ప్రాజెక్టు నిర్మాణం మరియు కార్యాకలాపాల దశలలో ఊహించదగ్గ ప్రభావాలు ఏమనగా గాలి, నీరు మరియు శబ్ధకాలుష్యం. నిర్మాణం మరియు సంబంధిత పనులు చేయునప్పుడు 30 సెంటిమీటర్లు కన్నా తక్కువ చుట్టుకొలత గల 136 స్థానిక చెట్లను నిర్మూలించాల్సిన అవసరం ఉంది. పనులు జరిగే క్రమంలో స్థానిక నివాసితులకు దుమ్ము, శబ్ధకాలుష్యం మరియు నడకదారికి ఆటంకం కలుగుతాయి. అంతేకాకుండా అదనపు మట్టిని మరియు నిర్మాణ వ్యర్థాలను పారవేయడం, ముడి పదార్థాల నిల్వ మరియు నిర్వహణ, కార్యనిర్వహక ప్రమాదాలు మొదలైనవి కూడా ఉండవచ్చును. అదేవిధంగా నిర్మాణాలు జరిగే సమయంలో నిర్మాణ స్థలం వద్ద వాహన రాకపోకలకు ఆటంకం ఏర్పడవచ్చును.

**<u>సామాజిక ప్రభావాలు :-</u>**

ఈ ప్రాజెక్టు కొరకు నాయుడుపేటలో ఎటువంటి ప్రైవేటు భూమి సేకరణ అవసరం లేదు. ప్రాజెక్టు నిర్మాణ దశలో 23 కట్టడాలకు సంబంధించిన మెట్లు, ఫ్లోర్‌లు, ర్యాంపులు తాత్కలికంగా తొలగించబడును, ఒక అక్రమణదారు మరియు నిర్మించదలచిన నీటి సరఫరా వ్యవస్థ కారణంగా నలుగురు తోపుడుబండిపై వ్యాపారం చేసే వారి ఆదాయంపై తాత్కలిక ప్రభావం పడుతుంది.

**<u>పర్యావరణ, సామాజిక నిర్వహణా ప్రణాళిక మరియు బడ్జెట్ :-</u>**

ఆంధ్రప్రదేశ్ పట్టణ నీటి సరఫరా మరియు మురుగు నిర్వహణ అభివృద్ధి ప్రాజెక్టు (ఎపియుడబ్ల్యుయస్ & యస్‌యమ్‌ఐపి) వారి పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ ప్రణాళిక ముసాయిదా (ఇయస్‌యమ్‌పిఎఫ్) మరియు పునరావాస విధాన ముసాయిదా (ఆర్‌పిఎఫ్) కు అనుగుణంగా ఇయస్‌యమ్‌పి ను తయారుచేయడం జరిగినది.

గుర్తించబడిన సామాజిక ప్రభావాలు మరియు బాధిత కుటుంబాల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి లేదా పునరుద్ధరించడానికి ఆర్‌పిఎఫ్ ప్రాజెక్టు నిర్ధిష్ట పత్రం మార్గనిర్ధేశం ద్వారా ఉపశమన చర్యలు రూపొందించబడ్డాయి. ఆర్‌పిఎఫ్‌లో పేర్కొన్నట్లుగా, స్థానభ్రంశం లేదా భూమిని స్వాధీనం చేసుకొనే ముందు పరిహారం, పునరావాస మరియు పునరుపాధి సహాయం చెల్లించాలి. అర్హత గల ప్రభావిత వ్యక్తులు మరియు కుటుంబాలకు భూమి మరియు ఆస్తులకు పరిహారం, పునరావాస మరియు పునరుపాధి సహాయం పూర్తిగా అందించకపోతే ఉప–ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించబడవు.

**<u>ఉపశమన చర్యలు :-</u>**

నియమాలకు అనుగుణంగా నిర్మాణం మరియు నిర్వహణ దశలలో గాలి, శబ్ధ మరియు నీటి కాలుష్య స్థాయిలను పర్యవేక్షించడం, దుమ్మూ ఉద్గారాలను అణచివేసేందుకు నిరంతరంగా నీటిని జల్లటం, పని ప్రదేశాలలో సిబ్బందికి తగిన రక్షణ పరికరాలు (పిపిఇ) నిర్వహణ, పరిహార మొక్కలు నాటుట మరియు మొక్కలు పెరుగుదలకు సంబంధించిన అడ్డంకులను నివారించడం, గుర్తించబడిన ప్రదేశాలలో శిధిలాలు మరియు గణ వ్యర్థాలను పారవేయడం మరియు సుమారు 680 పరిహార మొక్కల కోసం నాణ్యమైన మట్టిని సేకరించి, సంరక్షించడం వంటివి ప్రతిపాదించబడ్డాయి. మొత్తంగా, పర్యావరణంపై కనీస ప్రభావం మాత్రమే పడినట్లు గమనించవచ్చు.

ఈయమ్‌పి అమలు కోసం బడ్జెట్ అంచనా రూ. 31.10 లక్షలు మరియు ప్రభావిత జనాభాకు యస్‌యమ్‌పి / ఆర్‌ఎపి అమలు కొరకు 4.83 లక్షలు.

**<u>సమాజ భాగస్వామ్యం, ప్రవర్తనా మార్పు మరియు సమాచార వ్యాప్తి కార్యక్రమం :-</u>**

ప్రాజెక్టు ప్రారంభ దశలో పర్యావరణ మరియు సామాజిక ప్రభావ అంచనా కార్యకలపాలతో పాటుగా ప్రజల భాగస్వామ్యం, సంప్రదింపులు మరియు సమాచార వ్యాప్తి ప్రారంభమవుతాయి. ప్రాజెక్టు నిర్మాణ పనులు కొనసాగుతున్నపుడు ప్రజా సంప్రదింపుల కార్యకాలాపాలు, ప్రభావిత వ్యక్తులు మరియు స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వడం జరుగుతుంది.

సామాజిక అభివృద్ధి విభాగంలో అందించిన మార్గదర్శకానికి అనుగుణంగా ప్రాజెక్టు అమలు సమయంలో ప్రవర్తనా మార్పు మరియు సమాచార కార్యచరణ ప్రణాళికను తయారుచేస్తారు. సేవలను బాగా మరియు బాధ్యతయుతంగా ఉపయోగించడం, ప్రాజెక్టు ప్రయోజనాల సమాన పంపిణీ, ప్రతికూల ప్రభావం చూపిన వ్యక్తుల సమస్యలను పరిష్కరించడం వంటి వాటిపై దృష్టిసారించేందుకు మున్సిపాలిటి వినియోగదారుల సమూహాంతో విభిన్న జన సమూహాలను గుర్తించి సమాచార వ్యూహాం అభివృద్ధి చేయబడుతుంది. పైన పేర్కొన్న కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రతి సర్కిల్‌లో ఒక స్వచ్ఛంధ సంస్థ నియమించడం జరుగుతుంది.

**<u>అమలు ఏర్పాట్లు :-</u>**

ప్రాజెక్టు యొక్క సాంకేతిక అమలుకు ప్రజారోగ్య & పురపాలక సాంకేతిక విభాగం సంబంధిత మున్సిపాలిటీల సమన్వయంతో పర్యావరణ మరియు సామాజిక భద్రతల అమలుకోసం బాధ్యత వహిస్తుంది. పిఎమ్‌యుతో పాటుగా పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ ప్రణాళిక అమలును పర్యవేక్షిస్తుంది.

**ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం :-**

ఈ ప్రాజెక్టు నందు మున్సిపాలిటి (నాయుడుపేట) స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం కలిగి ఉన్నది. భాగస్వామ్యులు మరియు ప్రాజెక్టు ప్రభావిత వ్యక్తుల సమస్యల పరిష్కారం కొరకు పురపాలక కమీషనర్ వారి అధ్యక్షతన నాయుడుపేట మున్సిపాలిటిలో ఫిర్యాదుల పరిష్కార సంఘం (జిఆర్‌సి) ఏర్పాటు అయినది. ఒకవేళ మున్సిపాలిటి స్థాయిలో ఫిర్యాదులు పరిష్కారించబడకపోతే, ప్రాజెక్టు డైరెక్టర్ ఛైర్‌పర్సన్‌గా ఉన్న రాష్ట్రస్థాయి ఫిర్యాదుల పరిష్కార బృందాన్ని (జిఆర్‌పి) ని బాధితులు సంప్రదించవచ్చు. జిఆర్‌సికి సంబంధించిన వివరాలు ఈ క్రింది పట్టికలో తెలియజేయబడినది.

| సంఖ్య | స్థానం | పేరు | సంప్రదించు వివరాలు (ఫోన్ నెం., ఇమెయిల్ అడ్రస్ మరియు ఇతర వివరాలు) |
|---|---|---|---|
| 1. | పురపాలక కమీషనర్, నాయుడుపేట–ఛైర్‌పర్సన్ | లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి | 9849744187 |
| 2. | పి.హెచ్.యమ్.ఇ.డి ఇంజనీరు | యన్. జానకిరామ్ | 9603361698 |
| 3. | ఎ.ఇ./ఎ.ఇ.ఇ., నాయుడుపేట – కన్వీనరు | ఎ. సరిత | 8502862919 |
| 4. | ప్రముఖ పౌరుడు (సభ్యుడు) – నాయుడుపేట | జె.వి.కృష్ణారెడ్డి | 9441149798 |
| 5. | సంకల్ప సంఘం (సభ్యులు) – నాయుడుపేట | | |
| 6. | మహిళా బృందం / పౌరుల సమాజం నుండి మహిళా ప్రతినిధి | సిహెచ్. సరిత | 855003839 |
| 7. | మహిళా బృందం / పౌరుల సమాజం నుండి మహిళా ప్రతినిధి | సిహెచ్. నిర్మల | 8919098324 |

**ప్రాజెక్టు పత్రాలు / నివేదిక లభ్యత :-**

ప్రాజెక్టు యొక్క నివేదికలు నాయుడుపేట మున్సిపాలిటి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయి మరియు నకలు నివేదికల కొరకు ఎఐఐబి (aiib.org), ఎపియుయఫ్ఐడిసి (http://ppmsonline.in/) మరియు పిహెచ్‌యమ్ఇడి (www.appublichealth.gov.in) అనే వైబ్‌సైట్ నుండి కూడా పొందవచ్చును.